ప్రజాశక్తి

శుక్రవారం 3 నవంబరు 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

సభలో మంత్రులు మేరు, జోగి, కారుమూరి తదితరులు

సామాజిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

బస్సు యాత్రలో మంత్రులు మేరుగ, జోగి, కారుమూరి

ప్రజాశక్తి - అవనిగడ్డ : దేశంలో సామాజిక న్యాయాన్ని, సాధికారతను సాధించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పలువురు మంత్రులు కొనియాడారు. గురువారం అవనిగడ్డ ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ పెరియర్ రామస్వామి, జగజీవన్ రామ్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ లాంటి వారు సామాజిక అసమానతలు తొలగిపోవాలని ఉద్యమాలు చేశారని, వారి ఆలోచనలను ఆచరిస్తూ ఎపిలో సామాజిక విప్లవానికి తెరచేసిన వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. మరో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని ధర్మాన్ని పాటించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. 50 శాతం బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలకు జగనన్న రిజర్వేషన్ ఇచ్చారని, చంద్రబాబు రూ.100 కోట్లు ఇస్తే రాజ్యసభ సీటు ఇచ్చేవారని అన్నారు. బీసీలకు కొమ్ములున్నాయా అని చంద్రబాబు అనేవారన్నారు. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలు, కులాలు మతాలు చూడకుండా ఓటు వేయని వారికి కూడా పథకాలు అందించిన ఒకే ఒక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. బీసీ డిక్లరేషన్ ప్రకారం 136 కులాలను వెలికి తీసి 56 కార్పొరేషన్లు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఎంపీ నందిగామ సురేష్ మాట్లాడుతూ జగన్ రాకముందు తమను తక్కువ చేశారని, లోకుగా చూశారని అన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ ఏ ఇంటి గడపా తొక్కినా రెండు మూడు లక్షల వరకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం పొందిన పరిస్థితి ఉందన్నారు. తొలుత అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో (మిగతా 6లో)



కరువు మండలాలు రెండే...

గుర్తింపులో ప్రభుత్వం విఫలం · 14 మండలాల్లో తీవ్ర వర్షాభావం

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలో కరువు మండలాలను ప్రకటించడంలో ప్రభుత్వం విఫలమైంది. జిల్లా వ్యాపంగా 90 శాతం మండలాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితులు నెలకొంటే కేవలం రెండు మండలాలనే కరువు ప్రాంతాలుగా ప్రకటించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తిరువూరు, గంపలగూడెం మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించింది. అదీ కూడా వర్షాభావం అంతగా లేదని, మధ్యస్తంగా ఉందని పేర్కొనడంపై పలువురు ఆక్షేపిస్తున్నారు.

జిల్లాలో సాగు నీటి సమస్య తీవ్రంగా మారింది. వర్షాలు సరిగా లేకపోవడంతో 2023 ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి ఈ సమస్య వెంటాడుతోంది. దాదాపు 14 మండలాల్లో ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు వేసిన రైతులకు కంటి మీద కునుకు లేకుండాపోయింది. ఖరీఫ్ సీజన్లో ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా లక్షా 12 వేల 894 మంది రైతులు వివిధ పంటలు సాగు చేపట్టారు. వీరిలో అధిక శాతం కౌలు రైతులున్నారు. వరితోపాటు మొక్కజొన్న, మిర్చి, పత్తి, పెసర, మినుము, పలు పప్పు ధాన్యాల పంటలు కూడా వేశారు. దాదాపు లక్షా ఒక వెయ్యి 565 ఎకరాల్లో వరి, 71,424 ఎకరాల్లో పత్తి సాగు చేపట్టారు. 7,116 ఎకరాల్లో పెసర, 8543 ఎకరాల్లో మొక్కజొన్న, 50,598 (మిగతా 6లో)

కరువుకు ప్రభుత్వమే కారణం

పివి.ఆంజనేయులు, ఏపి రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి

జిల్లాలో కరువుకు ప్రభుత్వమే కారణం. సాగు నీరు అందించడంలోను, చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తిచేయడంలోనూ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు. కేవలం రూ.2,200 కోట్లు ఖర్చు పెట్టి ఉంటే ఇప్పుడు కరువు పరిస్థితి దాపురించేది కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై చర్యలు చేపట్టాలి.

అన్నింటినీ కరువు మండలాలుగా ప్రకటించాలి

చనుమోలు సైదులు, ఏపి కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి

వర్షాభావ పరిస్థితుల ఆధారంగా కరువు మండలాలను నిర్ధారించాలి. మూడు మాసాల నుంచి వర్షం లేదు. రైతులంతా నష్టపోయే దుస్థితి ఉంది. అందువల్ల ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి. కౌలు రైతులను ఆదుకోవాలి.

నేడు సిపిఎం బహిరంగ సభ సన్నాహక సమావేశం

హాజరుకానున్న బి.వి.రాఘవులు



ప్రజాశక్తి - విజయవాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, అసమానతలు లేని అభివృద్ధికి సిపిఎం చేపట్టిన రాష్ట్రవ్యాప్త బస్సు జాతాలతోపాటు ఈనెల 15న విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరి భారీ బహిరంగ సభపై శుక్రవారం సాయంత్రం 6 గంటలకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం 4వ అంతస్తులో ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పాల్గొంటారని తెలిపారు. పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, పుర ప్రముఖులు, పెద్దలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దాడికి గురైన ఎస్‌టి మహిళలకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : అట్టడుగున ఉన్న గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి అండగా ఉంటామని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ భరోసా ఇచ్చారు. గురువారం మచిలీపట్నంలోని కలెక్టరేట్ చాంబర్లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును ఆయన కలిశారు. ఇటీవల మోపిదేవి మండలం కె.కొత్తపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు గిరిజన మహిళలు దాడికి గురైన నేపథ్యంలో బాధితులైన రాచూరి దేవి దుర్గ, కోనేటి పద్మ, మరో బాలికతో కలిపి ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.50 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ గిరిజనులు అనవసర భయాన్ని వీడి సమాజంలో మమేకమవుతూ ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. విద్య సముపార్జన ద్వారా మాత్రమే అది సాధ్యమవుతుందన్నారు. అణగారిన వర్గాల్లో ప్రతి ఇంట అక్షరజ్యోతిని వెలిగించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ చేస్తున్న శంకర్ నాయక్, రాజాబాబు

గరికపాడు చెక్‌పోస్టులో తనిఖీలు నిర్వహిస్తున్న ఎసిబి అధికారులు

గరికపాడు చెక్‌పోస్టుపై ఎసిబి దాడులు

పట్టుబడిన మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతం గరికపాడు ఆర్‌టిఎ బోర్డర్ చెక్‌పోస్ట్‌పై బుధవారం రాత్రి అవినీతి నిరోధక శాఖ అధికారులు (ఎసిబి) దాడులు జరిపారు. అర్ధరాత్రి ఒంటగంట సమయంలో జరిగిన ఎసిబి దాడుల్లో రూ.76 వేల అదనపు నగదుతో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ పట్టుబడ్డారు. ఈ దాడులకు ఎసిబి అడిషనల్ ఎస్‌పి మహేంద్ర నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా మహేంద్ర మాట్లాడుతూ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ తన వ్యక్తిగత డ్రైవర్‌తోపాటు నలుగురు ప్రైవేట్ వ్యక్తులతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా గుర్తించామని తెలిపారు.

సరిహద్దులో పటిష్ట నిఘా

● కలెక్టర్ డిల్లీరావు ● తెలంగాణాకు మద్యం, డబ్బు అక్రమ రవాణాను నివారించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఈ నెల 30న తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రానికి మద్యం, డబ్బు వంటి వాటి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై గట్టి నిఘా పెట్టి అడ్డుకట్ట వేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణా రాష్ట్ర ఎన్నికల దష్ట్యా అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో చేపట్టాల్సిన పటిష్ట నిఘా, తనిఖీలపై గురువారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, తెలంగాణా రాష్ట్ర సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు టోల్‌ప్లాజా సమీపంలోని జీఎంఆర్ సమావేశ హాల్‌లో నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లా సరిహద్దు ప్రాంతంలో పటిష్టమైన తనిఖీలను నిర్వహించేందుకు రెండు బందాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అక్రమ రవాణాలో పట్టుబడిన వ్యక్తులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలంగాణా సరిహద్దు ప్రాంత జిల్లా కలెక్టర్‌కు, ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో నందిగామ ఆర్డీవో పి.సాయిబాబా, జగ్గయ్యపేట తహశీల్దారు సూర్యారావు, నందిగామ డిఎస్‌పి నాగేశ్వరరెడ్డి, సూర్యాపేట, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర సరిహద్దు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, ఎస్.వెంకటరావు

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మైలవరం: కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని యార్డు చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ గంగాధరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నారు. గ్రామాల్లో దళారుల ప్రమేయాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం నాణ్యమైన పత్తికి మద్దతు ధర రూ.7020 కల్పించి కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు గ్రామాల్లో పత్తిని అమ్ముకోకుండా యార్డులో మద్దతు ధరకు అమ్ముకోవాలన్నారు. సోమవారం నుండి పూర్తి స్థాయిలో పత్తిని కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి, వైసీపీ మండల అధ్యక్షుడు గర్నెపుడి వెంకట్రావు, పట్టణ అధ్యక్షుడు పాల నారాయణరెడ్డి, వెల్వడం సొసైటీ అధ్యక్షుడు తోట తిరుపతిరావు, సీసీఐ బయ్యర్ భరత్ పాల్గొన్నారు.

నారాయణ ఈ టెక్నోలో హాలోవీన్ డే

ప్రజాశక్తి-నందిగామ: నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో గురువారం 'హాలోవీన్' కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు రంగు రంగు దుస్తులు ధరించి ఆకర్షణగా నిలిపారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం హరీష్, ఆర్ఐ పవన్ కుమార్, ప్రిన్సిపాల్ కుమారస్వామి, అకడమిక్ డీన్ స్వప్న, వాయిస్ ప్రిన్సిపాల్ ముంతాజ్, బేగం, నాగ భవాని , ఆల్ ఇ కిడ్జ్ టీచర్స్, ఎఓ శివకృష్ణ పాల్గొన్నారు.

ఫిర్యాదులపై విచారణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానముకు సంబంధించి వచ్చిన పలు ఫిర్యాదులపై గురువారం దేవస్థానానికి దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కే శాంతి విచ్చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ఆస్తులకు సంబంధించి వివరాలను పరిశీలించారు. అనంతరం దేవాలయ పన్ను వివరాలపై పట్టణ మున్సిపల్ కమిషనర్ దీనిపై స్పందించి రెవిన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్ లను పంపించి విచారించారు. ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ తనిఖీదారు పణి కుమార్, విజయవాడ కార్యనిర్వాహన అధికారులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి జయప్రకాష్ బాబు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మైలవరం విద్యార్థులు

ప్రజాశక్తి మైలవరం: స్థానిక లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీలు రాష్ట్రస్థాయి జావలిన్ త్రో పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ శ్యాంసుందర్రావు గురువారం తెలిపారు. ఈ నెల ఒకటో తేదీన గుడివాడలో అండర్ 17 బాలికల అథ్లెటిక్స్ పోటీలు జరిగాయని ఈ పోటీలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని సిహెచ్ మేఘన అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయిందన్నారు. గతవారం గుడివాడలో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్ 14 కోకో పోటీలలో బి మౌనిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. త్వరలో చిత్తూరు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి కోకో పోటీల్లో మౌనిక పాల్గొంటుందన్నారు. విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు కె.వెంకయ్యను పలువురు అభినందించారు.

సత్యమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.12.31 లక్షలు

ప్రజాశక్తి-నందిగామ: శ్రీ సత్యమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.12.31 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య తెలిపారు. అంబారుపేట గ్రామంలోని శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర కె.శాంతి ఆధ్వర్యంలో గురువారం జగ్గయ్యపేట మండలం ముత్యాల శ్రీ కోటిలింగాల క్షేత్రం ఈవో శిరీష పర్యవేక్షణలో హుండీ కానుకల లెక్కింపు నిర్వహించారు. 108 రోజులకు యాత్రికులు అమ్మవారికి సమర్పించిన కానుకల ద్వారా రూ.12.31 లక్షలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అలోకం శ్రీనివాసరావు, ఏవో బొగ్గవరపు రవీంద్ర పాల్గొన్నారు.

వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట, అనుమంచిపల్లి, జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల్లోని రైతులు సుమారు 200 ఎకరాల్లో వరి సాగు చేశారని, పంట చేతికందే సమయంలో నీళ్ల లేక పంట ఎండిపోయే స్థితిలో ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని రైతు సంఘం డివిజన్ నాయకులు కాకనబోయిన లింగారావు అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలోని అనుమంచిపల్లి రెవెన్యూ పరిధిలో గల వరి పంటను రైతు సంఘం నాయకులు రైతులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా లింగారావు మాట్లాడుతూ రైతులు ఎకరానికి 35 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి పంట సాగు చేశారని తెలిపారు. పంట చేతికందే పరిస్థితుల్లో వర్షాభావ పరిస్థితుల నడుమ వరి పంట ఎండిపోయే పరిస్థితిలో రైతు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా నీటిపి సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోటా కృష్ణ, రైతులు పోటు నాగేశ్వరరావు, మార్తి నాగేశ్వరరావు, సంపసాల లింగయ్య, కాకనబోయిన గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఉదయభాను

ప్రజాశక్తి-వత్సవాయి: గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాభివృద్ధికి కషి చేయాలని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. గురువారం వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కోలుసు రమాదేవి అధ్యక్షతన జరిగింది. కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం, సైడ్ కాలువల నిర్మాణం,జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం తదితర అంశాలను సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా కావాల్సిన చోట కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చూడాలన్నారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రూ.3.60 కోట్లతో వత్సవాయి గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచినీటి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ, జడ్పిటిసి యేసుపోగు దేవమణి, వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లు, తాసిల్దారు వైకుంఠరావు, ఏవో బి రాజు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

కేతనకొండలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి జయచంద్ర గాంధీ ఆకస్మికంగా పరిశీలించారు. పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ ప్రదేశాల యజమానులకు నోటీసులు అందజేయాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి యం.సరోజ బాయి పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న జయచంద్ర

మిర్చి రైతులకు అవగాహన

ప్రజాశక్తి-గంపలగూడెం: మిరప పంటను సాగుచేసే రైతులు నిత్యం పంటను పర్యవేక్షించాలని భారత సుగంధ ద్రవ్యాల సంస్థ ప్రాంతీయ కార్యాలయం (గుంటూరు లాంగ్ ఫామ్ ఉద్యానవన పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త కే. శిరీష తెలిపారు. గురువారం మండలంలోని పెనుగొలను రైతు భరోసా కేంద్రం వద్ద మిరప రైతులకు అవగాహన సదస్సు స్థానిక అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు అయింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శిరీష మాట్లాడుతూ, ప్రతి రైతు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు తీవ్రమైనవని తెలిపారు. ప్రస్తుతం బొబ్బర తెగులు, ఎండి తెగులు వేరు కుళ్లు, తెల్ల తామర లాంటి సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ సమస్యలను అధిగమించేందుకు అవసరమైన సస్యరక్షణ చర్యలు ఈ సందర్భంగా వివరించారు. ఏ సమయానికి ఏ మందు వాడాలో, ఏ స్థాయిలో పిచికారి చేయాలో స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి గురు ప్రసాద్, తిరువూరు ఏడిఏ కెనడి, మండల ఉద్యానవన అధికారి షహీల్‌అహ్మద్, ఏవో బి సాయి శ్రీ, సర్పంచ్ ఎస్ లలిత కుమారి, గ్రామ సహాయకులు పి విజయ్, స్పందన, కార్తీక్, సదాశివరావు రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న శిరీష

సామినేని విమలాభాను జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సామినేని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను జన్మదినం సందర్భంగా గురువారం ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు ఆధ్వర్యంలో ఆసుపత్రిలో గర్భిణులకు, బాలింతలకు బ్రెడ్స్, పండ్లు, దుప్పట్లను గురువారం పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేయించి సామినేని విమలభానుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ బాజీ, సలాది సూరిబాబు, ఫౌండేషన్ సభ్యులు, డాక్టర్స్ హరీష్, కాత్యాయిని తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో విమలభాను కేక్ కట్ చేశారు. అనంతరం రాజన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. **పెనుగంచిప్రోలు:** విమలభాను జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు పాల పొంగళ్లు నిర్వహించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అంకమ్మ అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకుని పూజలు నిర్వహించారు. సతీసమేతంగా ఆలయానికి విచ్చేసిన ఉదయభాను దంపతులను ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి జెడ్పీటీసీ నాగమణి, నాగేశ్వరరావు, రవి కుమార్ పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న సామినేని విమలభాను

క్షీరబంధు అందజేత

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : మండలంలోని మద్దుల పర్వ పాల సంఘంలో పాలు పోస్తున్న పాల ఉత్పత్తిదారులు గోదా సత్యవతి ఇటీవల కాలంలో మరణించారు. ఆమెకు కృష్ణా క్షీరబంధు పథకం ద్వారా రూ.50 వేల చెక్కును ఆమె భర్త గోదా మారేశ్వరావుకి కృష్ణా మిల్క్ యూనియన్ ట్రస్ట్ సభ్యులు ఎం.విజయలక్ష్మి, తిరువూరు పాల శీతల కేంద్రం మేనేజర్ టి.సాంబశివమూర్తి, రెడ్డిగూడెం జడ్పిటిసి పాలంకి విజయభాస్కర్‌రెడ్డి అందజేశారు.

నోటు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని ముక్త్యాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల విద్యార్థులకు స్కూల్ డైరీలు, నోట్ బుక్స్, కాఫీ రైటింగ్ పుస్తకాలను దాతలు అందచేశారు. గ్రామ పెద్దలు దాతలు దాది బ్రహ్మం, మాజీ ఎంపిటిసి షేక్ షాబుద్దిన్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ అర్ఎంపి వైద్యులు డి తిరుపతిరావు, దాసరి నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బివియస్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయిని వై.అంజలి పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలకు చరణ్ ఎంపిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణానికి చెందిన బిరుదుగడ్డ విద్యాసాగర్ (బివి సాగర్) స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో క్రికెట్ శిక్షణ పొందిన స్థానిక శ్రీ నాగార్జున హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జీ చరణ్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్‌గా ఎంపికైనట్లు నాగార్జున హై స్కూల్ ప్రిన్సిపాల్ జి రామ్మోహన్ తెలిపారు. నెల్లూరులో జరగనున్న ఇంటర్ జోనల్ మ్యాచ్‌లలో జట్లతో పోటీ పడనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు చరణ్ ను అభినందించారు.

ఎర్రన్నాయుడుకు నివాళి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఉత్తరాంధ్ర అభివృద్ధికి, టిడిపికి కింజరాపు ఎర్రంనాయుడు ఎంతగానో తోడ్పడ్డారని టిడిపి పశ్చిమ నాయకులు ఎంఎస్.బేగ్ నివాళులర్పించారు. గురువారం టిడిపి పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ఎర్రంనాయుడు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా, శ్రీకాకుళం ఎంపిగా ఎర్రంనాయుడు పని చేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్‌లు బూర కనకారావు, నందం భవాని ప్రసాద్, బిసి సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు భోగవల్లి నాగబాబు, ఐటిడిపి అధ్యక్షులు బెవర రవి తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలకు ఫ్లోరింగ్, విద్యుత్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: త్వరలో లబ్ధిదారులకు అందజేయనున్న బలుసుపాడు రోడ్డులోని టిడ్కో గహాలకు విద్యుదీకరణ, ఫ్లోరింగ్, పెయింటింగ్, ప్లంబింగ్ తదితర పనులకు గురువారం రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ బలుసుపాడు రోడ్డులో టిడ్కో గృహాలు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి డిసెంబర్ చివరినాటికి లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, తుమ్మల ప్రభాకర్, నంబూరి రవి, కౌన్సిలర్లు సాదుపాటి రాజు, తన్నీరు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వసతి కల్పనకు వినతి

ఉపకులపతికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వ విద్యాలయంలో విద్యార్థులకు మెరుగైన వసతి, భోజనం, భద్రతను కట్టుదిట్టం చేయాలని ఉప కులపతి జి. జ్ఞానమణికి కష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లా డుతూ సుదూర ప్రాంతాల నుంచి విశ్వవిద్యా లయానికి వచ్చే విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడు కూలిపోతాయో తెలియని హిందూ కాలేజ్ భవనంలో విద్యార్థులు తలదాచు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి యూనివర్సిటీలో క్యాంటీన్ సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. నిర్మానుష్య ప్రదేశంలో విశ్వవిద్యాలయం ఉండడం చేత చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టి విద్యార్థులకు భద్రత కల్పించా లన్నారు. కాబట్టి నిర్మాణ దశలో ఉన్న హాస్టల్, క్యాంటీన్, ప్రహరీ గోడలను త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు మెరుగైన వసతి, భద్రత,ఆహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కష్ణాజిల్లా బిసి సంక్షేమ సంఘం తరఫున ఉప కులాపతి కి వినతి పత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించారని సుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలోజోగి శివ, ధనికొండ చిన్ని, నిక్కు రాధాకష్ణ, జన్ను గోవిందు, చేబోయిన కోటేశ్వరరావు, ఎం. పవన్ తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా : ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - గుడివాడ : జీవనోపాధి కోసం చెరువు వద్ద చేపల పట్టుబడికి వెళ్లి తిరిగి వస్తూ ఉండగా ప్రమాదవశాత్తూ ఆటో బోల్తా పడి 8 మందికి తీవ్ర గాయాలపాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం నందివాడ మండలంలోని పెదవిరివాడ గ్రామంలో చేపల చెరువు పట్టుబడికి వెళ్లి తిరిగి వస్తున్న లక్ష్మీనరసింహపురం గ్రామానికి చెందిన కూలీలు ప్రయాణిస్తున్న గ్రామంలోని మలుపు వద్ద అతివేగంగా ప్రయాణిస్తూ బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో 8మందికి తీవ్ర గాయాలవ్వగా క్షతగాత్రులను వైద్యం నిమిత్తం గుడివాడ ఏరియా ఆసుపత్రికి 108 అంబులెన్సులో తరలించారు. ఈ మేరకు నందివాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-గన్నవరం : ఉచిత" ధ్యాన శిక్షణ కార్యక్రమం సీనియర్ పిరమిడ్ మాస్టర్ జ్ఞాన దాత ఎం .నాగ రమాదేవి అధ్వర్యంలో గురువారం గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో వాకర్స్ కు "శ్వాస మీద ధ్యాస "ధ్యానం శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ యోగా సాధన ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను, ఆత్మ జ్ఞానాన్ని పొందవచ్చునని వివరించారు. ఈ కార్య క్రమంలో నిర్వాహకులు గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుబాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రరావుకు అభినందనలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : చెరకు అభివద్ధి మండలి(సీడీసీ) చైర్మన్ గా నియమితులైన బీసీ నాయకుడు రాజులుపాటి రామచంద్రరావుకు గురజాడ మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త ఆధ్వర్యంలో గురువారం పలువురు రైతులు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. రాజకీయాల్లో సీనియర్ నాయకునిగా ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, జడ్పీటీసీ సభ్యునిగా పలుపదవులు సమర్ధవంతంగా నిర్వహించిన రామచంద్రరావు చెర కు అభివద్ధి మండలి చైర్మన్ గా చెరకు రైతులకు తనవంతు మేలు జరిగేలా కషిచేసి తీపిని పంచాలని ఆకాంక్షించారు. జంపాన శ్రీమన్నారాయణ, గురవయ్య, రామ్మోహన్, కాలాబాబు, జగదీశ్,

బి.సుబ్బారావు తదితరులు రామచంద్రరావుకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

నూతన వస్త్రాలు అందజేస్తున్న లంక రమేష్ తదితరులు

వలస కూలీలకు దుస్తులు అందజేత

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : మమతల పందిరి సేవా సమితి తన 86 వ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం హనుమాన్ జంక్షన్ రైల్వే స్టేషన్ దగ్గర వున్న వలస కూలీల కుటుంబాలు వారి పిల్లలకు 80 మందికి మమతల పందిరి సేవా సమితి ప్రెసిడెంట్ లంక రమేష్ ఆధ్యర్యంలో దుస్తులు అందించారు. ఈ సందర్భంగా సంస్థ సెక్రటరీ పునుకొల్లు తేజ మాట్లా డుతూ మమతల పందిరి సభ్యులు ద్వారా వారు ఎక్కడ ఉంటె అక్కడ దేశ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో సాంబశివ రాయల్, కంపసాటి కొండ, మత్తి రామారావు, బొచ్చా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చెరుకు తోటలో మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

చెరకుతోటలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ :బాపులపాడు మండలం వీరవల్లి హరిశ్చంద్ర తండా సమీపంలోని మూడున్నర ఎకరాల్లో చెరుకు తోటలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గుర్రం కష్ణప్రసాద్ అనే రైతు పంట పొలంలో దారం రాజు అనే కౌలు రైతు మొత్తం మూడున్నర ఎకరాల్లో చెరుకు పంట వేసి సాగుచేస్తున్నారు. గురువారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో తోట పూర్తిగా దగ్ధం అయ్యింది. నారాయణపురం గ్రామస్తులు , యువకులు కలిసి మంటలు అదుపు చేయడానికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న హనుమాన్ జంక్షన్ ఫైర్ ఆఫీసర్ గరికపాటి రామ్మోహన్ రావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి హుటా హుటిన వెళ్లి మంటలను అదుపు చేశారు. అప్పటికే చాలావరకు దగ్ధమైనట్లు తెలుస్తోంది. సుమారు ఎకరానికి 50 వేలు రూపా యలు పెట్టుబడి పెట్టారని మంటల్లో మూడున్నర ఎకరాల పంట కాలిపోగా దాదాపు రూ. 2లక్షల మేర నష్టం వాటిల్లిందని రైతు తెలిపారు.

ఎకెటిపి బాలికోన్నత పాఠశాల క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ : రాష్ట్రస్థాయిలో జరగనున్న స్కూల్ గేమ్స్ నందు కృష్ణా జిల్లా తరపున అండర్ 17 విభాగంలో ఏ.దేవి (ఖో-ఖో), అండర్ 14 విభాగంలో ఎం.శశిశ్రీ (బాస్కెట్ బాల్), అండర్ 14 విభాగంలో ఎల్.లక్ష్మీ ధనుశ్రీ (కరాటే) ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులను, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు కె.అనురాధను ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు ఝాన్సీలక్ష్మీ, ఖో-ఖో క్లబ్ అధ్యక్షులు పి.శివపావని తదితరులు అభినందించారు.

వ్యాసరచన పోటీల్లో 'విద్యాలయ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ : ఆచార్యదేవోభవ అనే అంశం మీద శ్రీ సత్యసాయి సేవా సమితి నిర్వహించిన వ్యాసరచన పోటీలలో స్దానిక విద్యాలయ పాఠశాల విద్యార్దులు చిట్టోజి నీలిమదేవి (10 వతరగతి) ప్రధమ స్థానం, గుడివాడ హదస్సా (10వ తరగతి) రెండవ స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థు లను విద్యాలయ స్కూల్ డైరెక్టర్‌లు బొప్పన వెంకట విజయభాస్కర్, బొప్పన శాంతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

ఎర్రన్నాయుడుకి ఘన నివాళి

ప్రజాశక్తి-గుడివాడ : బడుగు వర్గాల ఉన్నతికి ఎనలేని కషిచేసిన ఎర్రంనాయుడు ప్రజల మనిషి అని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్దానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎర్రన్నాయుడు 11వ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి రావి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, పలువురు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి ఎర్రంనాయుడు - టీడీపీ నేత వెనిగండ్ల

కింజరపు ఎర్రం నాయుడు 11 వర్ధంతి పురస్కరించుకొని గురువారం స్థానిక నీలామహల్ రోడ్డులోని ఆయన విగ్రహానికి గుడివాడ తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం ఎర్రంనాయుడు, ఆయన కుటుంబం పాటుపడిందన్నారు. అనంతరం ఎర్రంనాయుడు వర్ధంతి సందర్భంగా వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్:** తెలుగుదేశం పార్టీ వాణిని దేశవ్యాప్తంగా గుర్తించేట్టు పార్లమెంట్ లో బలమైన గొంతుక దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు అని టిడిపి నేతలు కొనియాడారు. ఎర్రన్నాయుడు 12వ వర్ధంతి సందర్భంగా మండల అధ్యక్షుడు దయ్యాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం బాపులపాడు మండలం టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దయ్యాల నాగేశ్వరరావు, రాష్ట్ర టిడిపి బి.సి.సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చెన్ను బోయిన శివయ్య, టౌన్ అధ్యక్షుడు అట్లూరి శ్రీని వాసరావు, కార్యదర్శి గార్లపాటి రాజేశ్వరరావు, మండల బి సి సెల్ అధ్యక్షుడు రాజులపాటి నాగరాజు, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు వేగిరెడ్డి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో...

బాపులపాడు మండలంలో...

నాయకుల ముందస్తు అరెస్టు

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికారత యాత్ర అవనిగడ్డ విచ్చేస్తున్న సందర్భంగా ఆ సభను అడ్డుకుంటారని నెపంతో ప్రతిపక్ష పార్టీ లు ప్రజాసంఘాలకు చెందిన పలువురు నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. గురువారం ఉదయం నుండి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఇంటి పరిసరాలలో పోలీసులు పి కెట్ ఏర్పాటు చేయగా ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్ లను హౌస్ అరెస్ట్ చేశారు. అదేవిధంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాడ శేషుబాబు ఇంట్లో లేనప్పటికీ పోలీసులు కాపలా ఉన్నారు. అలాగే మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ హౌస్ అరెస్ట్ చేశారు.

ఎండుతున్న పంటలు... పట్టని పాలకులు

నందిగామలో పంపింగ్ స్కీమ్ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: మున్సిపల్ సాధారణ నిధులు రూ.30 లక్షల అంచనా వ్యయంతో కొత్త మునేరు స్కీం పునరుద్ధరణ పనులు పూర్తి చేయడం జరిగిందని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు పేర్కొన్నారు. గురువారం కొత్త మునేరు పంపింగ్ స్కీంను ఎంఎల్ఎ ప్రారంభించి మాట్లాడుతూ పట్టణ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రత్యేక దష్టి పెట్టి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త మునేరు పునరుద్ధరణ పనులు చేపట్టామని తెలిపారు. కొత్త మునేరు స్కీం పునరుద్ధరణలో భాగంగా అదనంగా మూడు బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక కంటైనర్, ట్రాన్స్‌ఫారం, సుమారు ఐదు కిలోమీటర్ల మేర పైపులైను ఏర్పాటు చేశామన్నారు. నందిగామ పట్టణంలో సుమారు 12 వార్డుల్లోని ప్రజలకు తాగునీరు సరఫరా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, వైస్ చైర్మన్‌లు ఓర్సు లక్ష్మి, పాకాలపాటి కిరణ్, ఏఈ ఫణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంఎల్ఎను కలిసిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ రెవెన్యూ డివిజన్ అధికారిగా నూతనంగా నియమితులైన సాయిబాబు ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్‌లను ఎంఎల్ఎ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంఎల్ఎ సూచించారు. పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీధర్ ఆర్‌డిఒను సన్మానించారు.

అలీ సాహెబ్‌కు నివాళి

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: మాజీ ఎంపిటిసి సభ్యులు హైదర్ తండ్రి జనాబ్ హాజీ డాక్టర్ మొహమ్మద్ ఫజలే అలీ సాహెబ్ గురువారం మరణించారు. అలీ సాహెబ్ భౌతికకాయాన్ని టిడిపి సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, కౌన్సిలర్ చనుమోలు నారాయణ, మైలవరం నియోజవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రకాష్, కౌన్సిలర్ అమ్మాజీ సందర్శించి నివాళులర్పించారు.

తపోవన్ విద్యార్థుల 2కె రన్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి తపోవన్ విద్యాలయం వరకు గురువారం ఇన్నర్ స్కూల్ గేమ్స్ సందర్భంగా తపోవన్ విద్యాలయం ఆధ్వర్యంలో 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు. తపోవన్ విద్యాలయం కరస్పాండెంట్ మండదపు సుధీర్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భవిష్యత్తు ప్రణాళికపై అవగాహన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం గీతాంజలి హైస్కూల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అన్నపురెడ్డి కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని సరైన ప్రణాళికతో, అంకితభావంతో పని చేయాలని సూచించారు. విజయసాధన సూత్రాలను సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వి శ్రీనివాసరావు, కార్యదర్శి డాక్టర్ యం శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు జి మల్లికార్జునరెడ్డి, డైరెక్టర్ కోటిరెడ్డి పాల్గొన్నారు.

మరమ్మతులకు నోచని వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకం

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ నియోజకవర్గం కృష్ణానదిపై నిర్మించిన వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం గత నాలుగు సంవత్సరాల నుండి మరమ్మతులకు నోచుకోక మూలనపడింది. 2004-2008లో ఫేజ్-1 కింద రూ.13 కోట్లు, ఫేజ్ -2 కింద రూ.17 కోట్లు వ్యయంతో వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. అనేకమంది స్కీం ప్రెసిడెంట్‌లు మారారు. మరమ్మతులు పేరుతో లక్షల రూపాయల కైంకర్యం చేశారు. దీంతో ఈ పథకం ముందుకు సాగటం లేదు. ఈ ఎత్తిపోతల పథకం ఆయకట్టు పరిధిలో 17,886 ఎకరాల భూమి సాగు విస్తీర్ణంలో పంటలు పూర్తిగా పెట్టకు వచ్చి నెరలివ్వడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం ఫేజ్ వన్ కింద 8683 ఎకరాలు, ఫేస్ టు కింద 8683 ఎకరాలు కలిపి 17,886 ఎకరాలు సాగుభూమి ఉంది. ఈ పథకం ఆయకట్టు పరిధిలో పత్తి, మిర్చి, మాగాణి, మొక్కజొన్న, అపరాలు పంటలు వర్షాభావంతో పూర్తిగా ఎండిపోయి నెర్రలిచ్చి ఎండిపోతున్నాయి.

ప్రస్తుతం వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం ఐడిసి నిర్వహణలో ఉంది. రాబోయే కాలంలో ఎన్‌ఎస్పి నిర్వహణకు అప్పజెప్పాలని రైతులు కోరుతున్నారు. వేదాద్రి-కంచెల ఎత్తిపోతల పథకం గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహణ సరిగా లేక ఉన్న మోటార్లు పంపుసెట్లు పాడైపోయి పనిచేయడం లేదు. మరమ్మతుల కోసం 2018వ సంవత్సరంలో ఏడు కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేసి అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు అయినా నిధులు కేటాయించలేదు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల కింద బండి పాలెం, కొనకంచి, నవాబుపేట, మునగచర్ల, చెరువుకొంపాలెం, పెద్దవరం, పాత బెల్లంకొండ వారి పాలెం, తక్కెళ్ళపాడు, లింగాలపాడు, అడవి రావులపాడు, కోనాయిపాలెం గ్రామాలతో పాటు బొబ్బిళ్లపాడు చెరువుకు కూడా నీరు అందుతుంది. ఈ గ్రామాల్లో వాణిజ్య పంటలు పత్తి, మిర్చి, పసుపు, సుబాబులు, వరి పండించే రైతులు సాగునీటి వసతులు లేక తీవ్రంగా నష్టపోతున్నారు.

నిరుపయోగంగా పైపులైన్లు

ఎండిపోయిన కంచల, ఏటూరు మేజర్ కాలువలు

వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం మరమ్మతులకు గురి కావడం, చెరువు మాదవరం ట్యాంక్ నుండి దిగువకు నీరు తెలంగాణా రాష్ట్రం విడుదల చేయకపోవడంతో కంచల-ఏటూరు మేజర్ కాలువలు నెర్రలిచ్చి ఎండిపోతున్నాయి. ఎన్‌ఎస్‌పి ఆయకట్టు పరిదిలో 17 వేల ఎకరాల్లో పత్తి, మిర్చి, మాగాణి పంటలు నిట్టనిలువుగా ఎండిపోతున్నాయి. రైతు, కౌలు రైతులు ఎకరానికి యాభై వేల రూపాయిల నుండి లక్ష రూపాయల వరకు పెట్టుబడులు పెట్టి అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆందోళన చెందుతున్నారు.

మరమ్మతులకు రాజకీయ గ్రహణం

వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పాడై మూలన పడి నాలుగేళ్లవుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. రాజకీయ గ్రహణం పట్టింది. వేదాద్రి-కంచల ఎత్తి పోతల పథకం మరమ్మతులు చేయాలని రైతు సంఘాలు, కమ్యూనిస్టులు, ప్రతి పక్షాలు పలుమార్లు ఆందోళనలు చేసి నిరసనలు తెలిపినా ఈ పథకం మరమ్మతులు చేయకుండా అధికారులు, పాలకులు చోద్యం చూస్తున్నారు. రాజకీయాలు చేస్తూ రైతులు గోడు పట్టించుకోవడం లేదు.

వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం

మరమ్మతులు వెంటనే చేపట్టాలి

యర్రా శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు

దేవినేని వెంకట రమణ హయాంలో మొదలుపెట్టి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పూర్తి చేసిన వేదాద్రి-కంచల ఎత్తి పోతల పథకం మరమ్మతులకు అధికార పార్టీ నాయకులు పట్టించుకోకపోవడం విచారకరం. రాజకీయాలు పక్కన పెట్టి రైతు సంక్షేమం కోసం తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. రైతు ప్రభుత్వంలో పంటలకు నీరు లేక ఎండిపోయినా ఎవరూ పట్టించుకోవడంలేదు.

మరమ్మతులకు రూ.7.12 కోట్లు మంజూరు

ఎన్‌ఎస్‌పి నందిగామ డిఇ ఇ.సుబ్బారావు

వేదాద్రి-కంచల ఎత్తి పథకం మరమ్మతులకు రూ.7.12 కోట్లు మంజూరెయ్యాయి. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు చేపడతాం.


ఎండిపోతున్న పంటలు

తెలంగాణా మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-నందిగామ

తెలంగాణ మద్యంపై ఏసిపి జనార్ధన్ నాయుడు, సిఐ హనీష్‌లు ఉక్కుపాదం మోపుతున్నారు. నందిగామ మండలం అనాసాగరం గ్రామంలో గురువారం తనిఖీలు నిర్వహించారు. మరో తెలంగాణ మద్యం డంప్ ను నందిగామ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పాత బడిన గుడిసెలో గంట తీసి బిందెలలో దాచి పెట్టిన సుమారు వందకు మద్యం సీసాలను అధికారులు సీజ్ చేశారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-వత్సవాయి: మండల కేంద్రమైన వత్సవాయి గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టిడిపి మండల కార్యాలయాన్ని ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం, జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెల గాంధీ, లింగాల మాజీ సర్పంచ్ తొండపు జగన్మోహన్ రావు, వత్సవాయి మండల రైతు సంఘం అధ్యక్షులు చిట్టూరి సుభాష్, నెల్లూరు శ్రీనివాసరావు, చిట్టూరి రమేష్, పెద్ది రామారావు, కనతాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది ముత్యప్రసాద్‌కు పితృ వియోగం

ప్రజాశక్తి-తిరువూరు: సీనియర్ న్యాయవాది, తిరువూరు వ్యవసాయ మార్కె ట్ కమిటీ మాజీ చైర్మన్ కంచర్ల ముత్యప్రసాద్ తండ్రి రాజారావు (86) వయో భారంతో బుధవారం రాత్రి కన్ను మూశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రాజారావు మృతదేహాన్ని సిపిఎం సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, టిడిపి నియోజకర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్తు, వైసిపి నాయకులు కాలసాని నాగేశ్వరరావు, గంపలగూడెం మాజీ ఎంపిపి కె.దాసు, ఏఎంసీ మాజీ చైర్మన్ తాళ్లూరి రామారావు, తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్ధనరావు, కార్యదర్శి అంకిరెడ్డి అంజనరెడ్డి, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొత్తూరు గంగాధరరావు సందర్శించి నివాళు లర్పించారు.

భవానీ దీక్షా మహోత్సవాలకు ఏర్పాట్లు

న్యాయమూర్తికి చిత్రపటం అందజేస్తున్న ఇఒ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షల షెడ్యూల్‌ను గురువారం ఆలయ అధికారులు విడుదల చేశారు. ఈ నెల 23వ తేదీ గురువారం నుండి జనవరి 7వ తేదీ ఆదివారం వరకు భవానీ దీక్షా మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దుర్గగుడి కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు తెలిపారు. ఈ నెల 23 నుండి 27 తేదీ వరకు శ్రీ భవానీ మండల దీక్షా మాలాధారణలు ఉంటాయన్నారు. డిసెంబర్ 13 నుండి 17వ తేదీ వరకు శ్రీ భవానీ అర్ధమండల దీక్షల మాలాధారణలు జరుగుతాయన్నారు. డిసెంబర్ 26వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు సత్యనారాయణపురంలోని శ్రీ శివరామకృష్ణ క్షేత్రం నుండి ప్రత్యేక రథంలో శ్రీ గంగా పార్వతి (దుర్గా) సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లతో కలశజ్యోతులతో ఊరేగింపు దుర్గగుడికి చేరుకుంటుందన్నారు. 2024 జనవరి 3వ తేదీ నుండి 7వ తేదీ వరకూ భవానీల గిరిప్రదక్షిణలు, భవానీ దీక్షా విరమణలు జరుగుతాయని, 3వ తేదీ ఉదయం 6.30 గంటలకు అగ్నిప్రతిష్ఠాపన, శతచండీయాగం, గిరిప్రదక్షిణలు, భవానీ దీక్షల విరమణలు ప్రారంభమమై, 7వ తేదీ ఉదయం 10.30కు మహా పూర్ణాహుతితో భవానీ దీక్షా విరమణలు ముగుస్తాయని రామారావు తెలిపారు.

దుర్గమ్మను దర్శించుకున్న కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి

దుర్గమ్మను గురువారం కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిభాస్ రంజన్ దే దంపతుల దర్శించుకున్నారు. వారికి ఆలయ కార్యనిర్వాహణాధికారి కెఎస్ రామారావు అమ్మవారి దర్శనం చేయించి, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. న్యాయమూర్తి దంపతులు పంచహారతుల సేవలో పాల్గొన్నారు.

ఓటు నమోదుకు ప్రత్యేక కార్యక్రమం

ప్రజాశక్తి-మైలవరం

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మైలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 4, 5 తేదీల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ఎన్నికల అధికారి, తహసిల్దార్ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. కొత్త ఓటు నమోదు, ఓటు కార్డులో మార్పు చేర్పులు చేసేందుకు బూత్‌స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సహకార బ్యాంకుల సేవలను వినియోగించుకోవాలి

కళారూపాల ద్వారా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : సహకార బ్యాంకుల సేవలు రైతులతో పాటు సాధారణ ప్రజలు వినియోగించుకోవాలని బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ అన్నారు.గురువారం గన్నవరం మండలం బుద్దవరం పంచాయతీలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో చైర్మన్ మరియు సీఈఓ ఆదేశానుసారంగా నాబార్డ్ వారి సౌజన్యంతో జరుగుతున్న డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలమ్మ మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రజలకు సహకార కేంద్ర బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాలు మరియు ప్రతి ఒక్కరు కూడా పొదుపు ఖాతా తెరవాలని సూచించారు. పొదుపు ఖాతా కలిగి ఉండడం వలన అనేక లాభాలు పొందవచ్చని, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన కిసాన్ క్రెడిట్ కార్డు మరియు నగదు రహిత లావాదేవీలు ఉపయోగించుకోవాలన్నారు. ఆ తర్వాత ఏటీఎం రూపే మరియు డెబిట్ కార్డ్ వాడకం వల్ల కలిగే లాభాలు తదితర అంశాలపై కళాజాత బందం ద్వారా ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక బ్రాంచ్ మేనేజర్ మరియు సొసైటీ ప్రెసిడెంట్ మరియు సెక్రటరీ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రజలను ఆకట్టుకునే విధంగా కళాకారులు తమ పాటల ద్వారా నాటికల ద్వారా అవగాహన కల్పించారు.

పంట వేయని రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : కోడూరు, నాగాయలంక మండలాల్లో పంట వేయని బలహీన వర్గాల రైతులకు సామాజిక సాధికార సభలో నష్టపరిహారం ప్రకటించాలని మండలి బుద్ధ ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డలో సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో కోడూరు నాగాయలంక మండలాల్లో పలువురు బలహీన వర్గాల రైతులు సాగునీరు అందక కంట వేయని నాలుగు వేల ఎకరాలకు నష్టపరిహారం ఇవ్వకుండా వైసిపి సామాజిక సాధికారయాత్ర చేయడం విడ్డూరంగా ఉందని బుద్ధ ప్రసాద్ అన్నారు. నియోజకవర్గంలో చివరి భూములు సాగు చేసేది బీసీలు మాత్రమేనని వారికి సాగునీరు అందించకుండా వైసిపి ప్రభుత్వం అష్ట కష్టాల పాలు చేసిందని తెలిపారు. ఇటీవల గుల్లల మోద వెళితే 300 ఎకరాల్లో నాట్లు కూడా వేయకుండా వదిలేశామని అక్కడి అగ్నికుల క్షత్రియులు వాపోయారన్నారు. ఇప్పటికైనా వారికి నష్టపరిహారం చెల్లించి సామాజిక సాధికారత గురించి మాట్లాడాలని బుద్ధప్రసాద్ హితవు పలికారు. బీసీలు దళితుల పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం అయినా చిత్తశుద్ధి ఉంటే అవనిగడ్డ సభలో వారికి నష్టపరిహారం ఇస్తామని ప్రకటించాలని బుద్ధప్రసాద్ సవాల్ విసిరారు.

వ్యవసాయానికి తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా : డీఈఈ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ సబ్‌డివిజన్ పరిధిలోని నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం వ్యవసాయానికి 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఎన్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ వర్షాభావ పరిస్థితుల వలన ఎప్పుడైనా అధికలోడు ఏర్పడితే తప్ప వ్యవసాయానికి ఉదయం 8 గంటల 30 గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రస్థాయి పోటీలకు యలమర్రు విద్యార్థులు

ప్రజాశక్తి-పెదపారుపూడి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎలమర్రు విద్యార్థులు అండర్ 14 ,17 ఖోఖో విభాగంలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలకు ఎంపిక య్యారు. విద్యార్థులు వర కుమార్, బ్రోస్నేజ్, జి అనిత, దేవదానం, నరేంద్ర, శశిధర్ సాయి, చరిత, సుప్రజ ,యోగిత, వెంకటేశ్వరరావులు కాకినాడ చిత్తూరు జిల్లాలో జరిగే ఖోఖో పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ వరుణ కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు పద్మావతి, అంబేద్కర్, సత్యనారాయణ, మురళీకష్ణ, కోటయ్యలు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పులిగడ్డ గురుకుల విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : స్కూల్ గేమ్స్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన క్రీడా పోటీల ఎంపికలో తమ పాఠశాల నుండి పలువురు విద్యార్థులకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అండర్ 14 విభాగంలో ఆర్ వరుణ్ 100 మీటర్లు 200 మీటర్లు ప్రథమ స్థానం సాధించగా బి ఎలీషా 400 మీటర్లు 600 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించినట్లు చెప్పారు. లాంగ్ జంప్ లో ఎన్ బాలు ప్రథమ స్థానం సాధించగా, 100 మీటర్ల హర్డిల్స్ పరుగు పందెంలో పి భువనేశ్వర్ ప్రథమ స్థానం సాధించగా, జి మోహన్ సంజయ్ ద్వితీయ స్థానం సాధించారు. అండర్ 17 వాయిస్ విభాగంలో త్రీ కె ఎం పరుగుపందెంలో భార్గవ ప్రకాష్ ప్రథమ స్థానం సాధించగా, త్రిపుల్ జంప్లో కే నవనీత్ ప్రథమ స్థానం సాధించినట్లు చెప్పారు. హై జంప్ లో ఎన్ అక్షయ్ ప్రథమ స్థానం సాధించగా, ఫైవ్ కే యం నడకలో కే దినేష్ ద్వితీయ స్థానం ఎస్ భార్గవ తతీయ స్థానం సాధించినట్లు చెప్పారు. ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడల పోటీల్లో పాల్గొనబోతున్నట్లు ప్రిన్సిపాల్ చెప్పారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది వారికి శిక్షణ ఇచ్చిన పిడిని అభినందించారు.

అథ్లెటిక్స్ పోటీల్లో మంగళాపురం విద్యార్థుల ప్రతిభ

క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అథ్లెక్స్ పోటీ మంగళాపురం విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి రమణ తెలిపారు. గురువారం మంగళాపురం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అథ్లెటిక్స్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, విజయం సాధించిన క్రీడాకారులను అభినందించారు. అండర్ 17 విభాగం డిస్కస్ త్రోలో పి స్వాతి మొదటి స్థానం సాధించారు. హా మర్ త్రోలో మొదటి స్థానంలో లో కె శ్రావ్య రెండో స్థానంలో పి రాజేశ్వరి విజయం సాధించారు. బాలుర విభాగంలో కే శరత్ హేమర్ త్రోలో మొదటి స్థానం సాధించారు. జావలిన్ త్రోలో బి జ్యోతి ప్రథమ స్థానం సాధించారు. అండర్ 14 విభాగంలో షాట్ పుట్ లో కే వాసవి ప్రథమ స్థానం, పి ఇంద్రలక్ష్మి రెండో స్థానం సాధించారు.. క్రీడాకారులను పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వివి రమణ, పిఈటి సిహెచ్ రామకష్ణ, ఎస్ఎంఎస్ చైర్మన్ కే నాగలక్ష్మి అభినందించారు.

బస్సు యాత్ర చేసే అర్హత వైసిపికి లేదు

మాట్లాడుతున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-చల్లపల్లి : వైసీపీ ప్రభుత్వం దళితులకు, బీసీలకు ఏం చేసిందని సామాజిక సాధికారత యాత్ర పేరుతో హడావుడి చేస్తుందని చల్లపల్లి మండల టీడీపీ నేతలు ప్రశ్నించారు. చల్లపల్లిలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి పైడి పాముల కష్ణకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ మోసపూరిత విధానాలపై ధ్వజమెత్తారు. సామాజిక సాధికారత యాత్ర చేసే అర్హత ప్రభుత్వానికి ఎక్కడ ఉన్నదని మోర్ల రాంబాబు ప్రశ్నించారు. ఎస్సీ, బీసీ, మైనార్టీలను అణగదొక్కి సొంత సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇచ్చుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాజిక సాధికారత యాత్ర పేరు మార్చి సామాజికరెడ్డి యాత్ర అని పేరు పెట్టుకోవాలని సూచించారు. నా బీసీలు..నా ఎస్సీలు అంటూ మోసకారి మాటలతో ఆ వర్గాలను మభ్యపెట్టారని ఆరోపించారు. పేరుకు పదవులు ఇచ్చి బీసీలను విభజించి 56 కార్పొరేషన్ లు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం ఆ కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా వారిని మొక్కుబడి పదవులకు పరిమితం చేశారనీ ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కష్ణకుమారి, టీడీపీ నేతలు బోలెం నాగమణి, తాతా ప్రదీప్ పాల్గొన్నారు.

సిపిఎం నాయకులు కృష్ణమూర్తి మృతి

కృష్ణమూర్తి (ఫైల్)

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం మాదలవారిగూడెం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు బండ్లమూడి కృష్ణమూర్తి (86) గురువారం మరణించారు. ఆయనకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పార్టీ ఉద్యమాల్లో సుదీర్ఘ కాలం పాటు కీలక పాత్ర పోషించారు. పార్టీతోపాటు ప్రజా సంఘాల అభ్యున్నతికి పనిచేశారు. ఎర్రజెండా ఎడల అచించలమైన విశ్వాసం కలిగి ఉండడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పుడు ముందు పీఠిన నిలిచేవారని సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు తెలిపారు. మల్లంపల్లి ఆంజనేయులుతో పాటు పార్టీ నాయకులు బడుగు మరియదాసు,మిరప నాగేశ్వరరావు, మోటమర్రి నాగ బ్రహ్మాచారి తదితరులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఆయన స్వగ్రామం మాదలవారిగూడెం అయినా వద్ధాప్యం రీత్యా తన కుమార్తె బూతిమిల్లిపాడు దగ్గరలోని దాసుడు పాకల వద్ద ఇల్లు కట్టుకొని ఉంటుండడంతో ఆయన ఆమె ఇంటి వద్ద ఉంటూ కాలం చేశారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కొల్లు రవీంద్రపై కేసు నమోదు దుర్మార్గం : టిడిపి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఎక్సైజ్ కుంభకోణం కేసులో కొల్లు రవీంద్రపై పెట్టిన అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నట్లు మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ నాయకులు తెలిపారు. స్థానిక నియోజక వర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ కుట్రలో భాగంగానే కొల్లు రవీంద్రపై మద్యం కేసు బన ఇస్తున్నారని మండి పడ్డారు. తమ నాయకుడి జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కులం చుడం, మతం చూడం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. బీసీలకు చెందిన 75వేల కోట్లు దారిమళ్లించిన దగా కోరు జగన్ రెడ్డి అన్నారు. కొల్లు రవీంద్రను ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. బీసీల రిజర్వేషన్ రద్దుతో 16,800పదవుల జగన్ దూరం చేశారన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బీసీలను ముందుకు నడిపింది చంద్రబాబే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ,రూరల్ అధ్యక్షులు ఇలియాస్ పాషా, కుంచె నాని, కార్పొరేటర్లు దేవరపల్లి అనిత,సమతా కీర్తి, గొర్రెపాటి గోపి చంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి. బాబా ప్రసాద్ , మాజీ జెడ్ పి టి సి లంకే నారాయణ ప్రసాద్ పాల్గొన్నారు

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలి : జనసేన

ప్రజాశక్తి-కోడూరు : అవనిగడ్డలో జరిగేది సామాజిక సాధికార యాత్ర కాదని సామాజిక అణచివేత యాత్ర అని కోడూరు మండల జనసేన నాయకులు అన్నారు. కోడూరు జనసేన పార్టీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కోడూరు-అవనిగడ్డ రహదారి యాత్ర కూడా చేస్తే బాగుంటుందని, అవనిగడ్డ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సామాజిక సాధికార యాత్ర చేస్తుంటే నియోజకవర్గ ప్రజలందరూ కూడా నవ్వుకుంటున్నారని తెలిపారు. తక్షణమే ముఖ్యమంత్రి హామీలను అమలు చేసిన తర్వాత మాత్రమే సామాజిక సాధికార యాత్రను చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, ఉమ్మడి కష్ణ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, ఎంపిటిసి సభ్యులు లంకే భాస్కరరావు, యర్రంశెట్టి దామోదర్ రావు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విజయవాడ యూనిట్ రీజనల్ అధికారి టి.కనక రాజు

అవినీతిని నిర్మూలిద్దాం

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విజయవాడ యూనిట్ రీజనల్ అధికారి టి.కనక రాజు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సమాజంలో అవినీతిని నిర్మూలించాల్సిన అవసరం ఉందని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విజయవాడ యూనిట్ రీజనల్ అధికారి టి.కనక రాజు అన్నారు. విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల్లో భాగంగా గురువారం విజయవాడ మాచవరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సదస్సు నిర్వహించారు. అక్టోబర్ 30 నుండి నవంబరు 5వ తేదీ వరకు అవగాహనా వారోత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ కుమార్ విశ్వజీత్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో కనక రాజు కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపకులకు విజిలెన్స్ శాఖ విధివిధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల పక్కదారి పట్టకుండా చేయడం, ఆహార పదార్థాల కల్తీ నివారణ, అవినీతి రహిత సమాజ నిర్మాణం, సంబంధిత వ్యక్తులు, సంస్థలు పన్నులు, రుసుములు సక్రమంగా చెల్లించేలా చూడడం, సహజ వనరుల సంరక్షణ తదితరాలపై తాము చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు తమ వంతుగా సహకరించడం ద్వారా అవినీతి రహిత సమాజానికి తోడ్పడాలని సూచించారు.

పటమట జడ్‌పి పాఠశాల విద్యార్థుల ర్యాలీ

వారోత్సవాల్లో భాగంగా బుధవారం పటమటలోని కోనేరు బసవయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల సమీపంలోని ప్రధాన వీధుల్లో 'అవినీతి వద్దు - నిజాయితీ ముద్దు', 'చేయి చేయి కలుపుదాం - అవినీతిని తరిమేద్దాం' అని విద్యార్థులు నినదించారు. ప్లకార్డులు, బ్యానర్ చేతబట్టి ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విజయవాడ యూనిట్ రీజనల్ అధికారి టి.కనక రాజు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పటమట జడ్‌పి పాఠశాల విద్యార్థుల ర్యాలీ

'స్మార్ట్' బోధనతో మెరుగైన నైపుణ్యం

రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ డైరెక్టర్ బి.నవ్య

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మేళవింపుతో రూపొందించిన స్మార్ట్ డిజిటల్ బోధనతో ఐటిఐ విద్యార్థులకు మరింత మెరుగైన శిక్షణ నైపుణ్యాలు సొంతమవుతాయని రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ డైరెక్టర్ బి.నవ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో వీగార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ.7.24 లక్షల ఖర్చుతో ఏర్పాటుచేసిన స్మార్ట్ తరగతి గదిని గురువారం ఆమె కనెక్ట్ టు ఆంధ్ర సీఈవో కోట్ల శివశంకరరావు, వీగార్డ్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా డైరెక్టర్ నవ్య మాట్లాడుతూ వివిధ ట్రేడ్లకు సంబంధించి ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ప్రభుత్వం మెరుగైన శిక్షణ నైపుణ్యాలు అందిస్తోందన్నారు. స్మార్ట్ తరగతిగదిని సమకూర్చిన వీగార్డ్ సంస్థకు ప్రభుత్వం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వీగార్డ్ స్ఫూర్తితో విద్యారంగ అభివృద్ధికి వివిధ సంస్థలు ముందుకు రావాలని కోరారు. కనెక్ట్ టు ఆంధ్ర సీఈవో కోట్ల శివశంకరరావు మాట్లాడుతూ వీగార్డ్ సంస్థ సహకారంతో విజయవాడలోని ప్రభుత్వ ఐటిఐలో ఏర్పాటుచేసిన స్మార్ట్ తరగతి గదిని మరింత ప్రామాణీకరిస్తామని, దీన్ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఐటిఐల్లో దశల వారీగా స్మార్ట్ తరగతిగదుల ఏర్పాటుకు కృషి చేస్తామనివెల్లడించారు. మొత్తం 83 ఐటిఐల్లోనూ స్మార్ట్‌గా విద్యార్థులు నైపుణ్యాలు సంపాదించేందుకు ప్రణాళికలను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీ-గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పి.కె.రాజేష్, మార్కెటింగ్ సీనియర్ అధికారి డి.రాజశేఖర్, ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ అడిషనల్ డైరెక్టర్ జి.మునివెంకట నారాయణ, జేడీ జి.బాలసుబ్రహ్మణ్యం, ఐటిఐ ప్రిన్సిపల్ ఎం.కనకారావు పాల్గొన్నారు.

స్మార్ట్ తరగతి గదిని ప్రారంభించి పరిశీలిస్తున్న బి.నవ్య తదితరులు

CHANGE OF NAME

I, MOHAMMED EHASANUL HAQE, (Old Name), Resident of D.No. 18-4-17, Kadeswara peta, VIJAYAWADA - 520003. My Name has been changed to MOHAMMAD EHASANUL HAQE (New Name). Here after my name is known as MOHAMMAD EHASANUL HAQE.

డాక్యుమెంట్ పోయినది

K.V. శర్మ, తండ్రి: సూర్యనారాయణశర్మ, డోర్ నెం.54-14-4/2, శ్రీనివాస నగర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-8, యన్.టి.ఆర్. జిల్లా అను నేను తెలియచేయునది నాకుగల ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.321/1992 తేది:29-01-1992, SRO Hosur, Survey No.149/2 గల 0.22 సెంట్లు ఖాళీ స్థలం Eachangur Village, Hosur Taluk, Dharmapuri Dist, Tamilnadu లో ఉంది. ఈ డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం 07-09-2023న వన్‌టౌన్ వెళ్ళినప్పుడు కాళేశ్వరరావు మార్కెట్ ఏరియాలో జారి పడిపోయినది. కనుక దొరికిన వారు ఈ క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.
సెల్: 9440533056

అన్ని శాఖల సహకారంతో దిగ్విజయంగా దసరా ఉత్సవాలు

దుర్గగుడి ఇఒ రామారావు, చైర్మన్ రాంబాబు వెల్లడి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యాన అక్టోబర్ 15 నుండి 23వ తేదీ వరకూ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను అన్ని శాఖల సహకారంతో దిగ్విజయంగా నిర్వహించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు, ఆలయ కమిటీ చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. దుర్గగుడి మహామండపం ఆరో అంతస్తులో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇఒ కెఎస్ రామారావు మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో మొత్తం మీద సుమారు రూ.12 లక్షల మందికిపైగా సందర్శకులు దుర్గమ్మను దర్శించుకున్నట్లు తెలిపారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా దేవస్థానంలో జరిగే కార్యక్రమాలు, గాజుల అలంకరణ ఉత్సవం, భవానీ దీక్షల వివరాలను వెల్లడించారు. ఈసమావేశంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ట్రస్ట్‌బోర్డు సభ్యులు చింతా సింహాచలం, బచ్చు మాధవీ కృష్ణ, కేసరి నాగమణి, సహాయ కార్యనిర్వాహణాధికారులు పి.చంద్రశేఖర్, సుధారాణి, ఎన్.రమేష్, బి వెంకట రెడ్డి, జంగం శ్రీనివాసులు, వైదిక కమిటీ సభ్యులు శంకర శాండిల్యా పాల్గొన్నారు.

మూడో దశ సమగ్ర సర్వే వేగవంతం : జెసి సంపత్ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా జిల్లాలో చేపట్టిన సమగ్ర భూ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జెసి సంపత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మూడో దశ కింద 100 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ చేపట్టినట్లు చెప్పారు. వీటిలో ఇప్పటికే 29 గ్రామాల్లో 13 నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. మిగిలిన గ్రామాల్లో నిర్దేశిత గడువు డిసెంబర్‌లోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో సబ్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు, ఆర్‌డీవోలు పి.సాయిబాబా, మాధవి, ఏడీ సర్వే శ్రీనివాస్ పాల్గొన్నారు.

6న 'శతఘ్ని' ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 6వ తేదీ సాయంత్రం 6 గంటలకు విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ ప్రజా వాగ్గేయకారుడు, యుద్ధనౌక కామ్రేడ్ గద్దర్ సభాప్రాంగణంలో రచయిత సింగంపల్లి అశోక్ కుమార్ రచించిన 'శతఘ్ని' (అసి కవితలు) గ్రంథావిష్కరణ జరుగుతుంది. ఈ సందర్భంగా ఎక్స్‌రే అధ్యక్షులు కొల్లూరి అధ్యక్షతన జరిగే సభలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఉపాధ్యక్షులు కె.దేవేంద్ర ఈ గ్రంథాన్ని ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమానికి విశిష్ట సాహితీ అతిథులుగా అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, విరసం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ, సనసాహితి అధ్యక్షులు దివి కుమార్, సాహితీస్రవంతి ఉపాధ్యక్షులు సత్యాజీతోపాటు గ్రంథ రచయిత పాల్గొంటారు.

ప్రకటన
మహారాజశ్రీ అవనిగడ్డ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
ఓ.య్.నెం. 108/2021

పిటీషన్ :
మరుబోయిన శ్రీనివాసరావు .... వాది
అండ్
చేకూరి శివ ఆంజనేయులు .... ప్రతివాది
అడ్రస్ :
చేకూరి శివ ఆంజనేయులు, తండ్రి : రాఘవరావు, హిందు, డోర్ నెం.1-252, పి.నయనవరం, విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా.
మీపై పై కోర్టులో ప్రామిసరీ నోటు బకాయిని రాబట్టుకొనుటకు గాను పై నెంబరు గల దావా దాఖలు చేసినాము. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరములు వున్నా ది. 14-11-2023 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారు పిలిచినపుడు కోర్టువారి యెదుట హాజరై అభ్యంతరములు తెలుపుకోగలరు. లేనియెడల మీపై దావా గ్రంథములు నడిపించెదరు.
శ్రీ కోర్టువారి అనుమతితో
అవనిగడ్డ
ది.30-10-2023
ఇట్లు
తాడిశెట్టి రాంబాబు,
న్యాయవాది, అవనిగడ్డ - మొవ్వ.
సెల్ : 9989422039.

దావా సమను
మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ ఇవిల్‌జడ్జి వారి కోర్టులో
ఓయస్.నెం. 276/2022

పిటీషన్ :
శ్రీ గుర్రం వెంకట్రామయ్య .... వాది
మరియు
శ్రీ తుమ్మలపల్లి శ్రీనివాసరావు ... ప్రతివాది
ప్రతివాది : శ్రీ తుమ్మలపల్లి శ్రీనివాసరావు, తండ్రి : వెంకటేశ్వరరావు, హిందువు, 40 సం॥లు, వ్యాపారం మరియు వ్యవసాయం, ఇంటి నెం.3-126, పాత తిరువూరు కొత్తూరు, శ్రీ నికేతన్ పోస్ట్, తిరువూరు నగర పంచాయతీ, తిరువూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు పరిధి
పై నెంబరు దావాలో వాది, ప్రతివాది అయిన మీ యొక్క హాజరు నిమిత్తం పలుమార్లు కోర్టు ద్వారాయున్నూ, రిజిస్టర్‌పోస్టు ద్వారాయున్నూ వాయిదాలు తెలియజేయుచూ సమనులు పంపినను, మీకు అవులు కానందున, ప్రత్యామ్నాయ మార్గము ద్వారా దావా సమను జారీ చేయవలసినదిగా కోరుతూ పిటీషన్ దాఖలు చేయగా కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ప్రత్యామ్నాయ పద్ధతిలో అనగా పత్రికా ముఖంగా మీకు దావా సమను జారీ చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు.
కావున పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తం తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు ఎదుట ది. 06-11-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు వాయిదా వుండి వున్నందున సదరు తేదీన కోర్టువారి ఎదుట మీరుగాని, మీ తరఫున న్యాయవాది గారి ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలియజేసుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా పర్యవసానం తీర్మానించ బడునని తెలియజేయడమైనది.
(కోర్టువారి అనుమతితో ప్రచురించడమైనది)
తిరువూరు
ది.01-11-2023
ఇట్లు
మోదుగుమూడి శ్రీనివాసరావు, ఎం.ఎ., బి.ఎల్.,
న్యాయవాది,
శాంతినగర్, తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా.
సెల్ : 98852 92197

మొదటిపేజీ తరువాయి

కరువు మండలాలు రెండే...

ఎకరాల్లో మిర్చి పంటలను సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 39 వేల 246 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తున్నారు.

వెంటాడుతోన్న వర్షా భావం

ఎన్టీఆర్ జిల్లాలోని 16 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వీటిల్లో 14 మండలాల్లో వర్షాభావం తీవ్రంగా ఉంది. ఖరీఫ్ ప్రారంభం నుంచి నవంబరు 1వ తేదీ వరకు పరిస్థితి ఇలానే ఉంది. వత్సవాయి, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, నందిగామ, వీరులపాడు, మైలవరం, గంపలగూడెం, తిరువూరు, రెడ్డిగూడెం, విస్సన్నపేట, జి.కొండూరు, చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, విజయవాడ తూర్పులో తీవ్ర వర్షా భావం నెలకొంది. సగటున 800 మిమీ నుంచి 1100 మిమీలకు పైబడి వర్షాలు కురవాల్సి ఉండగా, 400 మిమీల నుంచి 540 మిమీల కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. మిగిలిన ఏ.కొండూరు, కంచికచర్ల తదితర మండలాల్లో కూడా తక్కువ వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం కంటే దాదాపు 18 నుంచి 20 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదైంది. మరోవైపు ఖరీఫ్ పంటలకు కాల్వలు, చెరువుల్లో నీరు లేకుండా పోయింది. సాగర్ నీటి మట్టం కూడా అంతంత మాత్రంగానే ఉండటంతో దిగువకు నీటిని విడుదల చేయడంలేదు. దీనికి తోడు సెప్టెంబరులో అడపా దడపా జల్లులు పడ్డా, అక్టోబరులో చినుకు పడలేదు. దీంతో వరితో పాటు పత్తి, మిర్చి, పెసర వంటి పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి.

అభ్యంతరాలు

కరువు మండలాల ప్రకటనపై అధికారుల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సెప్టెంబరు వరకు నమోదైన వర్షపాతాన్ని ఆధారంగా ఇలా ప్రకటించారని, వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధిక శాతం మండలాలను కరువు మండలాలుగా ప్రకటించే విధంగా ప్రతిపాదనలు రూపొందించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

వాస్తవాలను విస్మరించారు
కోట కళ్యాణ్, వ్యవసాయ కార్మిక సంఘం ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి

పరిస్థితులను గుర్తించి కరువు మండలాలను గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను విస్మరించింది. రెండు కాదు 12 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి. ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలి. 200 రోజులపాటు పని దినాలు కల్పించాలి. పంటలకు బీమా సౌకర్యాలను వర్తింప చేయాలి. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలివ్వాలి. ఇప్పటి వరకు ఇచ్చిన రుణాలను రద్దు చేయాలి. కౌలు రైతులకు పంట నష్టపరిహారం నేరుగా అందించాలి.

డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించి పరిశీలిస్తున్న మంత్రులు

సామాజిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్‌ను మంత్రులు ప్రారంభించారు. అనంతరం అక్కడనుండి ర్యాలీగా బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన బహిరంగ సభ వేదిక వద్దకు వచ్చారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎంఎల్‌ఎలు పేర్ని నాని, కైలే అనిల్‌కుమార్, జడ్పీ చైర్మన్ ఉప్పల హారిక, ఎంఎల్‌సిలు పోతుల సునీత, జంగా కృష్ణమూర్తి, కృష్ణా గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు, నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ పాల్గొన్నారు.

బస్సుయాత్రలో మంత్రులు

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : టిడిపి

గుడివాడలో...

గన్నవరం మండలం అల్లాపురంలో...

ప్రజాశక్తి-గుడివాడ : ప్రతి నాయకుడు, కార్యకర్త రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బాబు షురిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం 1వ వార్డులోని 38,39,40 బూత్‌లలో నిర్వహించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, ముఖ్యంగా అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఏ విధంగా ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే విధి విధానాలను తెలియజేయాలన్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జ్ దింట్యాల రాంబాబు, బూత్ ఇంఛార్జ్ దాసు శ్యాంప్రసాద్, దొడ్డవరపు కిరణ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గన్నవరం నియోకవర్గ టీడీపి ఇంఛార్జి యార్లగడ్డ వెంకట్రావు అల్లాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ,భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వెంకట్రావు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యుత్ కష్టాలు ప్రారంభమయ్యాయన్నారు. మండల ప్రధాన కార్యదర్శి బొడపాటి రవి, తంగిరాల శ్రీను,గ్రామ అధ్యక్షులు మన్నే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆటో వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సలాం, కళ్యాణ్

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక పద్మావతి ఘాట్ ఏరియా ఆటో స్టాండ్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్‌కె సలాం, కళ్యాణ్ ఎన్నికయ్యారు. గురువారం 15 మందితో నూతన కమిటీ ఎన్నికయింది. ఎనిమిది మంది ఆఫీస్ బేరర్స్ ఉన్నారు. రాజు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్ రాజు, ప్రెసిడెంట్‌గా సలాం, కళ్యాణ్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా కూర్మారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు తూర్పు నగర అధ్యక్షులు విబి రాజు, ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి బి రూబెన్‌కుమార్ మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ఆటో రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని అన్నారు. ఆర్టీఏ, పోలీసు శాఖల అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని, ఫలితంగా ఆటో కార్మికులు పలు రూపాల్లో కష్టనష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆటో కార్మికుల పరిష్కారానికి ఈ నెల 15న విజయవాడ సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగే ప్రజారక్షణభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. రక్షణ బేరి విజయవంతం చేయాలని కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందన్నారు. జీఓ నెంబర్ 21 రద్దు చేయాలని, ఆటో కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఫైనాన్స్ వేధింపులు ఉపసంహరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి పురపాలక సంఘ పరిధిలో రాజ్యసభ సభ్యులు సుజనా చౌదరి నిధులు, మున్సిపల్ సాధారణ నిధులతో నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ గురువారం పాల్గొన్నారు. ముందుగా భీమరాజుగుట్ట ఏరియాలో రూ.25 లక్షల నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని, రూ.25 లక్షల రూపాయలతో ఆర్‌టిసి కాలనీలోని కమ్యూనిటీ హాల్ భవనాన్ని, రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన పశ్చిమ ఇబ్రహీంపట్నం సచివాలయం-4 భవనాన్ని, రూ.25 లక్షల రూపాయలతో నిర్మించిన పశ్చిమ ఇబ్రహీంపట్నం కమ్యూనిటీ హాల్ (షాదీ ఖానా) భవనాన్ని ప్రారంభించారు. సచివాలయాన్ని పరిశీలించిన అనంతరం సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదు

ప్రజాశక్తి,-గంపలగూడెం: మండలంలోని తోటమూల పరిధిలోగల కట్టలేరు నుండి అడ్డగోలుగా ఇసుకను తరలిస్తున్నారని గంపలగూడెం మాజీ జడ్పిటిసి సభ్యులు వెంకటకష్ణారావు తెలిపారు.గురువారం నేరుగా ఇసుక రేవులోకి ప్రవేశించి వీడియోలు ఫోటోలు తీశారు. ఈ విషయాన్ని పోలీసులకు ఫార్వర్డ్ చేయగా, స్పందించిన పోలీసులు రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు.అప్పటికే కొన్ని ట్రాక్టర్లు పరారైనట్లు వెంకట కృష్ణారావు తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై వి రాంబాబు తెలిపారు.

ఉచిత పశు వైద్య శిబిరం

మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడివాడరూరల్ : గుడివాడ రూరల్ బిళ్ళపాడు గ్రామంలో ఉప్పద్రష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ గుడివాడ ప్రగతి సారధ్యంలో గురువారం మెగా వెటర్నరీ క్యాంపు నిర్వహించారు. గ్రామంలో ఉన్న పశువులకు పరీక్షలు నిర్వహించి, ప్రధానంగా నత్తల నివారణకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా విన్నర్ మిక్చర్ ప్యాకెట్లు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రగతి ఉపాధ్యక్షులు నల్లూరి శేషగిరిరావు, కార్యదర్శి అన్నే నవీన్, ప్రగతి జిల్లా నాయకులు ఉపదృష్ట రాంబాబు, రామథేను వేణుబాబు, మహంకాళి వీరశేఖర్, కేశవరావు, కొండ కష్ణ మారాజు, పశు వైద్యులు టి. వేణు పాల్గొన్నారు.

ఎస్ఎల్ఆర్ఎం పైలెట్ ప్రాజెక్టు సందర్శన

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: భూగర్భ జలాల పట్టికను కలుషితం చేయకుండా వ్యర్థ జలాల సాధారణ రోజువారి ప్రవాహం, రుతుపవన సమయాల పరిణామానికి అనుగుణంగా డ్రైనేజీ లోపల ఖర్చుతో కూడుకున్న స్వీయ స్థిరమైన లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ ప్రక్రియను జూపూడి గ్రామ పంచాయతీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. మురుగునీటి నిర్వహణ కష్టతరమైన ప్రస్తుత పరిస్థితుల్లో మురుగునీటిని శుద్ధి చేసుకుంటూ వాటి ద్వారా మొక్కల పెంపకం గడ్డి జాతి పెంపకాలను పెంచుతూ కూరగా యలను పెంచుతూ వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని పొందే విధంగా రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టును గురువారం స్పెషల్ సెక్రటరీ పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ అధికారి బి రాజశేఖర్, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్సార్ సంపత్ కుమార్ సందర్శించారు. జూపూడి మోడల్ ను రాష్ట్ర మోడల్ గా డిక్లేర్ చేస్తే మురుగునీటి నిర్వహణ పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పడిన ఈ ప్రాజెక్టులో ఖర్చు ఏ విధంగా తగ్గించుకొని అనుకూల వాతావరణం కలిగిన పంచాయతీల్లో ఎలా అమలు చేయొచ్చు అనే వాటి మీద దష్టి పెడతామని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టుని జూపూడి పంచాయతీ వద్ద 427 లో పొడవైన రహదారి లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ జయచంద్ర గాంధీ, డి ఎల్ పి ఓ శ్రీనివాసరావు, ఎంపిడిఓ, పియుఆర్ డి , జూపూడి పంచాయతీ ఈవో అనిల్,జూపూడి గ్రామ సర్పంచ్ కాకి దేవ మాత మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు పాలడుగు జ్యోత్స్న, పశువర్ధక శాఖ జెడి, డ్వామా పిడి పాల్గొన్నారు.

హోరాహోరీగా ఆలిండియా బ్యాడ్మింటన్ టోర్నీ

- నేడు మూడో రౌండ్ పోటీలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నగరంలోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఆలిండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ పోటీలు హెూరాహెూరీగా జరుగుతున్నాయి. అండర్ -15, అండర్ - 17 బాల బాలికల విభాగంలో పోటీలు నగరంలోని డిఆర్ఎంసి స్టేడియంతో పాటు పటమట ఇండోర్ స్టేడియం , సాయి సందీప్ స్టేడియంలలో జరిగాయి. గురువారం జరిగిన సెకండ్ రౌండ్ పోటీలలో అండర్ -15 సింగిల్స్ బాలుర విభాగంలో హర్షిద్ షాదిష్, సుజల్ రక్షిత్, సుమిత్ ఛాచర్, శ్యామ్ బిందిగలన్‌వాలే మూడవ రౌండ్‌కు అర్హత సాధించారు. సింగిల్స్ అండర్ -15 బాలికల విభాగంలో భూమికానందన్, సౌమ్య భారతి, దేవాన్షి దళాల్, ఎన్.చిత్ర మూడవ రౌండ్‌కు అర్హత సాధించారు.

ఫలితాలు :- అండర్ -15 ..

బాలుర విభాగంలో హర్షద్ షాదిస్ (కర్నాటక) 13-15, 15-10, 15-12 పాయింట్లతో ఉత్తమ్ (తెలంగాణ)పై విజయం సాధించగా, సుజల్ రక్షిత్ (జార్ఖండ్) 15-1, 15-2 పాయింట్లతో హర్షవర్ధన్ (ఎపి)పై, సుమిత్ ఛాహర్ (ఉత్తరప్రదేశ్) 15-5, 15-8 పాయింట్లతో జి.ప్రజిన్ (పాండిచ్చేరి)పై విజయం సాధించారు. అరవ్ రఘువన్షి (కర్నాటక) 19-17, 20-18 పాయింట్లతో శ్రవన్ కుమార్ (తెలంగాణ)పై విజయం సాధించారు. బాలికల విభాగంలో భూమికానందన్ (తమిళనాడు) 15-9, 15-11 పాయింట్లతో ఆర్.వర్మ (చండీఘుర్)పై, సౌమ్య భారతి (బీహార్) 15-11, 15-12 పాయింట్లతో రిషికా నాయుడు (తెలంగాణ స్టేట్)పై , చిత్ర ఎన్.ఎస్ (తమిళనాడు) 15-5, 15-6 పాయింట్లతో శ్రీకృతి యనమదల (తెలంగాణ స్టేట్)పై విజయం సాధించారు.

అండర్ -17 విభాగం....

బాలికల విభాగంలో యుతిక చవాన్ (మహారాష్ట్ర) 15-12, 15-7 పాయింట్లతో నందిని వేదమూర్తి (కర్ణాటక)పై, లక్ష్య రాజేష్ (కర్ణాటక) 15-5, 15-3 పాయింట్లతో హర్షిత జాదవ్ (మహారాష్ట్ర)పై, నక్షత్ర జాలా (ఎపి) 15-13, 14-16,15-9 పాయింట్లతో ప్రహతి (తమిళనాడు)పై, ప్రియాన్షి షైనీ (రాజస్తాన్) 15-9, 15-13 పాయింట్లతో ఎం.రచన (కర్ణాటక), పై, విజయం సాధించారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : గురువారం స్థానిక వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆంధ్ర హాస్పిటల్ (విజయవాడ) సౌజన్యంతో నిర్వహించిన బ్లడ్ గ్రూప్ శాంప్లింగ్ శిబిరాన్ని గురువారం కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య ప్రారంభించారు. ఈ క్యాంపులో 450 మంది విద్యార్థులకి బ్లడ్ శాంప్లింగ్ సేకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.హెచ్.వి. ప్రసాదరావు పర్యవేక్షణలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.దిలీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరంలో కళాశాల డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, ఆంధ్ర హాస్పిటల్ స్టాఫ్ టెక్నీషియన్స్ మోపాడ సంతోష్, పుట్టి స్వాతి మరియు వెంకట సాయి నరేశ్ పాల్గొన్నారు.

సాగునీరు సరఫరా చేయాలి : రైతు సంఘం

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మెయిన్ కాలువకు ఐదు రోజులు కాకుండా 8 రోజుల వరకు సాగునీరు సరఫరా చేస్తే వరి పొలాలు కొంత మేరవరకైనా కాపాడుకునే పరిస్థితి ఉంటుందని రైతు సంఘ నాయకులు కంఠంనేని మురళీ మోహన్ అన్నారు. గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంటుమిల్లి మెయిన్ కాల్వ పరిధిలో దాదాపు 65 వేల ఎకరాలు సాగు జరుగుతుందికాబట్టి ఈ వంతు 8 రోజులు వరకు నీరు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం బంటుమిల్లి మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, రైతులు గౌరిశెట్టి సూర్యనారాయణ, సమ్మెట నాంచారయ్య సుంకర నాగమల్లేశ్వరరావు, గౌరిశెట్టి వెంకన్న పాల్గొన్నారు.

అభయాంజనేయుని హుండీ ఆదాయం రూ.10.28 లక్షలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : స్థానిక అభయాంజ నేయ స్వామి దేవస్థానంలోని హుండిలను గురువారం లెక్కించారు. 70 రోజులకుగాను హుండిల ఆదాయం రూ. 10,28,339 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. అలయా వెనుక భాగంలోని దేవాదాయశాఖ సత్రంలో జరిగిన హుండిల లెక్కింపును ఆర్ఆర్ పేట ఏలూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి సన్యాసిరావు పర్యవేక్షించారు. అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ నేర్సు భూషణం, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, సేవా బందం, సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

సచివాలయాల నిర్మాణం పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల : తాడంకి, లంకపల్లి, వీరంకిలాకు, పమిడిముక్కల సచివాలయాల నిర్మాణం త్వరలో పూర్తవుతాయని, త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని కృష్ణా జిల్లా పంచాయతీ రాజ్ ఎస్ఇ విజయ కుమారి అన్నారు. గురువారం ఆమె పమిడిముక్కల మండలంలోని పలు సచివాలయాల నిర్మాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో సచివాలయం నిర్మాణాలు త్వరగా పూర్తవుతున్నాయన్నారు. నిధుల సౌలభ్యాన్ని బట్టి వాటి నిర్మాణాలకు కూడా నిధులు పెంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ పామర్రు డిఇ శ్రీనివాసరావు, పమిడిముక్కల పంచాయతీరాజ్ ఎఇ షరాబందీరాజ, సచివాలయం ఎఇ పూజిత తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల సచివాలయాన్ని పరిశీలిస్తున్న ఎస్ఇ విజయకుమారి

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మహిళలు

ప్రజా రక్షణభేరిని విజయవంతం చేయండి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా విజయవాడలో ఈ నెల 15న జరిగే ప్రజా రక్షణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జగ్గయ్యపేట మండల పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి కోరారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఎర్రగడ్డ బజార్‌లో గురువారం ప్రజారక్షణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విద్యా విధానాలతో ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని, ప్రభుత్వ ఆసుపత్రులు నామమాత్రంగా తయారవడంతో కార్పొరేట్ ఆసుపత్రులు దోపిడీకి సామాన్యులు బలైపోతున్నారని అన్నారు. అధికార పక్షంలో ఉన్న వైసిపి, ప్రతిపక్షంలో ఉన్న టిడిపి రెండూ కేంద్రంలో ఉన్న బిజెపి విధానాలను బలపరుస్తూ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటం కేంద్రానికి అలవాటుగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కె గురవమ్మ, కె రాధ, మంగ, దంతాల రాజేశ్వరి, నరసమ్మ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పో సర్వీస్ సెంటర్ల విస్తరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: స్మార్ట్ ఫోన్ ఒప్పో సర్వీస్ సెంటర్లను విస్తృతం చేసినట్లు ఓప్పో రీజనల్ ఇన్‌ఛార్జి కె.ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్మార్ట్ ఫోన్‌కు సంబంధించి విక్రయానంతరం పూర్తిస్థాయిలో సేవలను అందించనున్నట్లు తెలిపారు. సాఫ్ట్‌వేర్ సమస్యలు, స్క్రీన్, బ్యాటరీ రీప్లేస్‌మెంట్‌చ స్పీకర్ డ్యామేజ్, టచ్ స్క్రీన్ పనిచేయకపోవడం వంటి సేవలను అందించనున్నట్లు తెలిపారు. అన్ని స్మార్ట్ ఫోన్ రిపేర్‌లలో 80 శాతం సేవలు 24 గంటలలోపు అందిస్తామన్నారు. సమాయనికి అందించడంతో పాటు స్మార్ట్ సేవలను మెరుగుపరచనున్నట్లు తెలిపారు.

సచివాలయంలో సేవలందించే వారేరీ..?

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రజల ముంగిటకే సేవలు అందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయాలు అందుబాటులో లేకుండా అలంకార ప్రాయంగా మిగిలిపోతున్నాయని కొంతమంది స్థానికులు వాపోతున్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని 38వ డివిజన్ బ్రాహ్మణ వీధి, మల్లికార్జునపేటలోని 113, 114, 115 సచివాలయాలు గురువారం తెరిచి వుంచారు గానీ, అక్కడ సేవలు అందించే వారూ ఎవరూ కనబడని పరిస్థితిలో ఖాళీగా దర్శనమిస్తున్నాయి. దీంతో గురువారం ఉదయం కొంతమంది స్థానికులు తమ సమస్యలను తెలుసుకోవటం కోసం వెళ్ళగా సచివాలయంలో సమాధానం చెప్పేవారు లేక వెనుదిరిగి వెళ్ళిపోవాల్సి వచ్చిందని కొంతమంది వాపోయారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పరిష్కరించుకోవాల్సిన సచివాలయాలు తెరిచి వుండి, ఎవరూ లేకపోవటం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వాలంటరీలు వివిధ పనులకు డివిజన్‌లో తిరుగుతుంటారని, కానీ వివిధ రకాల సేవలు అందించే సెక్రటరీలు కూడా విధుల్లో కనిపించకపోవటంపై స్థానిక ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఆఖరికి సచివాలయం కార్యాలయంలో తగిలించాల్సిన సిఎం ఫొటో కూడా కింద ఉంది. సచివాలయాల సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ప్రజల కోరుతున్నారు.

సిబ్బంది లేకుండా ఖాళీగా ఉన్న సచివాలయం

13 నుంచి అండర్-19 అంతర్జాతీయ క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

బిసిసిఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి) ఆధ్వర్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) పర్యవేక్షణలో ఈ నెల 13 నుంచి 27వ తేదీ వరకు అండర్-19 పురుషుల అంతర్జాతీయ క్వాడ్రాంగ్యులర్ క్రికెట్ టోర్నమెంట్ మూలపాడులోని డీవీఆర్, సీపీ గ్రౌండ్లలో నిర్వహిస్తున్నట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి వెల్లడించారు. గురువారం మూలపాడులోని ఏసీఏ క్రికెట్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీఏ జాయింట్ సెక్రటరీ ఎ. రాకేష్, అపెక్స్ కౌన్సిల్ మెంబర్ జితేంద్రనాథ్ శర్మతో కలిసి గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ బంగ్లాదేశ్, ఇంగ్లాండ్ జట్లు, ఇండియా-ఎ, ఇండియా-బి జట్లుగా పాల్గొంటాయి. మొత్తం నాలుగు జట్లు టోర్నమెంట్‌లో పాల్గొంటాయని తెలిపారు. ఈ నెల 5న ఇంగ్లాండ్ జట్టు విజయవాడకు వచ్చి మూలపాడులో నాలుగు రోజుల పాటు ప్రాక్టీస్ చేయనుందన్నారు. బంగ్లాదేశ్ జట్టు 10వ తేదీన విజయవాడకు చేరుకుంటుందని తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మాట్లాడుతున్న గోపినాథ్‌రెడ్డి

మ్యాచ్‌ల వివరాలు

13వ తేదీ	ఇండియా (ఎ) - బంగ్లాదేశ్	డీవీఆర్ గ్రౌండ్
13వ తేదీ	ఇండియా (బి) - ఇంగ్లాండ్	సీపీ గ్రౌండ్
15వ తేదీ	ఇండియా (బి) - బంగ్లాదేశ్	డీవీఆర్ గ్రౌండ్
15వ తేదీ	ఇండియా (ఎ) - ఇంగ్లాండ్	సీపీ గ్రౌండ్
17వ తేదీ	ఇండియా (ఎ) - ఇండియా (బి)	డీవీఆర్ గ్రౌండ్
17వ తేదీ	ఇంగ్లాండ్ - బంగ్లాదేశ్	సీపీ గ్రౌండ్
20వ తేదీ	ఇండియా (బి) - ఇంగ్లాండ్	డీవీఆర్ గ్రౌండ్
20వ తేదీ	ఇండియా (ఎ) - బంగ్లాదేశ్	సీపీ గ్రౌండ్
22వ తేదీ	ఇండియా (ఎ) - ఇంగ్లాండ్	డీవీఆర్ గ్రౌండ్
22వ తేదీ	ఇండియా (బి)- బంగ్లాదేశ్	సీపీ గ్రౌండ్
24వ తేదీ	ఇంగ్లాండ్ - బంగ్లాదేశ్	డీవీఆర్ గ్రౌండ్
24వ తేదీ	ఇండియా (ఎ) - ఇండియా (బి)	సీపీ గ్రౌండ్
27వ తేదీ	ఫైనల్	డీవీఆర్ గ్రౌండ్
27వ తేదీ	మూడో ప్లేస్	సీపీ గ్రౌండ్

వినియోగదారుల చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో గురువారం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టముపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం, మానవ అక్రమ రవాణా వ్యవస్థ రద్దు, బాల కార్మిక వ్యవస్థ రద్దు, పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం, ఆన్ లైన్ మోసాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు, ఎన్టీఆర్ జిల్లా అడ్వైజర్ అమత, వెంకట్, కె.వి.ఆర్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ సుజాత పాల్గొన్నారు.

రూ.4 కోట్లలో అభివృద్ధి పనులు : ఎంఎల్‌సి

ప్రజాశక్తి-కంచికచర్ల: మండల పరిధిలోని గ్రామాల్లో 151 అభివృద్ధి పనులకు మండల పరిషత్ నిధులు సుమారు రూ.4 కోట్లు ఖర్చు చేశామని ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్ చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి షేక్ మలక్ బషీర్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ చెవిటికల్లు లక్ష్మయ్య వాగు బ్రిడ్జిని కాంట్రాక్టర్ పది రోజుల్లో మొదలుపెట్టకపోతే టెండర్లకు పిలవాలని అధికారులను ఆదేశించారు. కంచికచర్ల నెహ్రూ సెంటర్ నుండి ఉరి శివారు వరకు ఒక కిలో మీటరు వరకు జుజ్జూరు గ్రామంలో రోడ్డు డౌన్ లో ఉండటం వల్ల సిమెంట్ రోడ్డు వేయాల్సి వచ్చిందని, అల్లూరు, పెద్దాపురం గ్రామలలో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి వేల్పుల ప్రశాంతి వైస్ ఎంపిపి బండి మల్లికార్జునరావు వెలగలేటి మాధవి, సర్పంచ్ వేల్పుల సునీత, నన్నపనేని నరసింహారావు, సొసైటీ ఛైర్పర్సన్ కాలవ పెద్దబాబు, మాడుగుల మధు, బర్రె ఉదయ్ కిరణ్, వెంపరాల్ల వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ కానూరి శిల్ప సిఐ నాగేంద్ర కుమార్, సూపరింటెండెంట్ బాలశంకర్ పాల్గొన్నారు.

మంచినీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి-భవానీపురం

పన్నులు వసూళ్లపై ఉన్న శ్రద్ధ పాలనపై లేకపోవటం దురదష్టకరమని సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ అన్నారు. 45వ డివిజన్ జోజీనగర్‌లో గత మూడు రోజులుగా మంచినీళ్లు రాక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గురువారం స్థానిక మహిళలు ఖాళీ బిందెలతో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుర్గాంబ మాట్లాడుతూ సమస్యను అధికారులకు తెలియజేసినప్పటికీ కంటి తుడుపు చర్యగా ఒక రోజు ట్యాంకర్‌తో నీరు పంపించారని తెలిపారు. అవి చాలక ప్రజలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నా కనీసం స్థానిక కార్పొరేటర్ పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. ప్రజా సమస్యలను విస్మరించడం దారుణం అన్నారు. వెంటనే మంచినీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, అంజూరి సూరిబాబు, కొత్తపల్లి పిచ్చయ్య, ఆర్.సుబ్బారెడ్డి, రత్తమ్మ పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్

37వ డివిజన్ పాత శివాలయం వద్ద టిడిపి నాయకులు కేశినేని చిన్ని, బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా నాయకత్వంలో కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలోని మొబైల్ అన్నక్యాంటీన్ ద్వారా పేదలకు అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గణపా రాము, చీపుళ్ల వెంకటేశ్వరరావు, ఈగల సాంబ, ముద్దాన నారాయణ, అల్లాడ మురళి, మాచర్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు వెలంపల్లి శంకుస్థాపన

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 48వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలను గురువారం మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం రూ.72 లక్షలతో నిర్మించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ కొండ ప్రాంతం అంతా పర్యటించడం జరిగిందన్నారు. అన్ని రోడ్లు, మెట్లు వేసినట్లు తెలిపారు. మూడు వాటర్ ట్యాంకులు వున్నాయన్నారు. పై ప్రాంతం వరకు మెట్లు వేశామన్నారు. పాడుపడిన బావి ఒకటి ఉందని దానిపై బిల్డింగ్ నిర్మించడం జరుగుతుందన్నారు. బ్రహ్మం మఠం వద్ద కళ్యాణ్ మండపం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, పిళ్ల సూరిబాబు (జగ్గు), అయితా కిషోర్, వెంకటలక్ష్మీ, వరలక్ష్మి, శిరం వెంకటరావు, అమరనాథ్ పాల్గొన్నారు.

అపోలో షుగర్ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

షుగరు వ్యాధికి అత్యాధునిక వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా అపోలో షుగర్ క్లినిక్‌ను ప్రారంభించినట్లు సీనియర్ డయాబెటిస్ కేర్ ఫీజిషియన్, అపోలో షుగర్ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సరిత కాకాని తెలిపారు. నగరంలోని అపోలో షుగర్ కిన్లిక్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సరిత కాకాని మాట్లాడుతూ నవంబరు 14వ తేదీన ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా పూర్తిస్థాయిలో ఓపి సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా ఉచిత షుగరు పరీక్షలు, కంటి పరీక్ష డైట్ కౌన్సిలింగ్ వంటి సేవలను అందించనున్నట్లు తెలిపారు. గత 12 సంవత్సరాలుగా డాక్టర్ సరిత కాకాని డయాబెటిక్ వైద్య సేవలను ఎన్నో అందించారని అన్నారు. వైద్క సేవలతో పాటు ఎంతో మందికి డయాబెటిస్‌పై అవగాహన కల్పించేందుకుగాను ఉచిత అవగాహనా శిబిరాలను నిర్వహించినట్లు తెలిపారు.

ఈసందర్భంగా 2016లో డయాబెటిస్ అవేర్‌నెస్ ఇనీటియేటివ్ అవార్డు, 2022లో ఫాక్స్ యాస్ టాప్ 100 ఇండియన్ ఉమెన్ ఐకాన్ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కృష్ణాజిల్లా జడ్‌పి మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ తదితరులు పాల్గొన్నారు.

5న కళాకారులకు అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

తెలుగు ప్రేక్షకులకు వినోదాన్ని అందిస్తున్న జీ తెలుగు ఛానల్‌లో ప్రతిభావంతులైన కళాకారులను ఆదరించే కార్యక్రమంలో భాంగంగా కుటుంబం అవార్డ్సు పార్ట్-2 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఛానల్ ప్రతినిధి కె.ఎస్.ప్రసాద్ తెలిపారు. నగరంలోని ఛానల్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలను తెలియచేశారు. గత వారంలో అవార్డు-1 కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీన నిర్వహించే అవార్డు పార్టు-2 కార్యక్రమం జీ ఛానల్‌లో ప్రసారం కానుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు రామ్ గోపాల్ వర్మ ముఖ్య అతిధిగా హాజరుకానున్నారని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.